

ఫుడ్ పరిశ్రమలను పరిశీలించి అధికారులు, కంపెనీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి

ఫుడ్ తయారీ పరిశ్రమల్లో ఆకస్మిక తనిఖీలు

మేయర్ కీలక ఆదేశాలు

జీడిమెట్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ సూరారం లక్ష్మీనగర్ ప్రాంతంలో విచ్చలవిడిగా, అపరిశుభ్రత వాతావరణంలో అక్రమంగా నడుస్తున్న ఫుడ్ కంపెనీలను తక్షణమే మూసివేయాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీటి గురించి సూరారం, లక్ష్మీనగర్, కృష్ణానగర్ ప్రాంతాల ప్రజలు మేయర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె బుధవారం ఫుడ్‌సేఫ్టీ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి లక్ష్మీనగర్‌లో నిర్వహిస్తున్న వివిధ ఫుడ్ తయారీ పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించారు. ఇంతకాలం అక్రమంగా నివాస ప్రాంతాల్లో పరిశ్రమలు నడుస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వీటిపై చర్యలు తీసుకుని మూసివేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నివాస ప్రాంతాల్లో నడుస్తున్న పరిశ్రమల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు తెలపడటంతో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిశ్రమల నిర్వాహకులకు అనుమతులు ఉన్నాయా? లేవా? అనుమతులిచ్చిన అధికారులు ఎవరు అని ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఏయే ఉత్పత్తులు తయారు చేస్తున్నారనే రిపోర్టు అందించాలని కోరారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఇంత జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ పరిశ్రమలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖల అధికారులు మేయర్ ఆకస్మిక పర్యటనలో పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చింతల్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నారాయణపేట జిల్లా, మరికెల్ మండలం, చిత్తనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు 18 ఏళ్ల క్రితం వలస వచ్చి చింతల్ ప్రాంతంలో ఉంటున్నాడు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 6న స్వగ్రామానికి వెళ్లగా, 19వ తేదీన శ్రీనివాసులు రెండో కుమారుడు డ్రైవర్‌గా పని చేస్తున్న శివకుమార్(22) ఒక్కడే తిరిగి నగరంలోని ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో 21న రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ప్రేమ విఫలం కావడంతోనే తన సోదరుడు ఆత్మహత్య చేసుకున్నాడని శివకుమార్ అన్నయ్య మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుట్టుగా నల్లబెల్లం, పటిక దిగుమతి

● ముఠాలో నలుగురి అరెస్టు, ఇద్దరు పరారీ



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, పట్టిక, అరెస్టయిన నిందితులు

హైదరాబాద్ సిటీ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు శివారు ప్రాంతాల్లో మళ్లీ గుడుంబా తయారీకి కొన్ని ముఠాలు తెరతీసినట్టు తెలుస్తోంది. గుడుంబా (నాటు సారా) తయారీలో వినియోగించే నల్లబెల్లం, పట్టిక (ఆలం)ను కర్ణాటక నుంచి అక్రమంగా దిగుమతి చేసుకొని ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను ఆటకట్టించారు ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు. ముఠాలో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 1.7లక్షల నగదు, రూ. 15.90లక్షల విలువైన 7,860 కేజీల నల్లబెల్లం, 40 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన ఒక డీసీఎం వ్యాను, రెండు ఆటోలను సీజ్ చేశారు. ముఠాలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పహాడిషరీఫ్ ప్రాంతానికి చెందిన శివకాంత్, మహ్మద్ బాబా, అరుణ్‌నాయక్, హీరాసింగ్, నరేష్, శ్రీను ఒక ముఠాగా ఏర్పడ్డారు. కర్ణాటక రాష్ట్రం బసవకల్యాణం ప్రాంతం నుంచి నల్లబెల్లం, పటికను అక్రమంగా, పహాడిషరీఫ్ ప్రాంతంలోని గోదాములో భద్రపరుస్తున్నారు. అనంతరం వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు గుట్టు గా డీసీఎం, ఆటోల ద్వారా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠా కార్యకలాపాలపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు.. పహాడిషరీఫ్‌లోని గోదాముపై దాడి చేశారు. అప్పటికే దేవరకొండ, నేరేడుగుప్రాంతాలకు బెల్లాన్ని తరలించడానికి డీసీఎం, రెండు ఆటోల్లో సరుకును లోడ్ చేసి పెట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ సరుకును స్వాధీనం చేసుకున్నారు. మూడు వాహనాలను సీజ్ చేశారు. నిందితుల్లో నలుగురిని శివకాంత్, మహ్మద్ బాబా, అరుణ్‌నాయక్, హీరాసింగ్‌ను అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సిబ్బందిని రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ కిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

కంటిమీద కునుకే కరువు..!

● ఆగిన ఫాగింగ్ పొగ.. పెరుగుతున్న దోమలు
● రోగాలతో అవస్థలు పడుతున్న ప్రజలు



ఫాగింగ్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది(ఫైల్)

చందానగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఫాగింగ్ నిలిచిపోయింది. దీంతో దోమల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. వాటి నివారణ కోసం ఎంటమాలజీ విభాగం ప్రతిరోజు యంత్రాలతో ఫాగింగ్ చేయాల్సి ఉంది. యంత్రాలు నడవడానికి పెట్రోల్, డీజిల్ అవసరం. కొన్ని ప్రైవేట్ పెట్రోల్ బంకుల నుంచి పెట్రోల్, డీజిల్ తీసుకున్న నెలరోజుల తరువాత ఆ సంబంధిత పెట్రోల్ బంకులకు బిల్లులు చెల్లిస్తారు. కొన్నిసార్లు చెల్లింపుల విషయంలో ఆలస్యం కూడా జరుగుతుంది. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో బంక్ యాజమనులు ఇబ్బందులు పడుతున్నారు. నగదు పెట్టుబడిపెట్టి డీజిల్, పెట్రోల్ ఇస్తే బిల్లుల చెల్లింపులో నెలల తరబడి కాలయాపన జరగడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యజమానులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీకి పెట్రోల్, డీజిల్ సరఫరాను నిలిపివేశారు. సుమారు నెలరోజుల నుంచి ఫాగింగ్ నిలిచిపోయింది. ఒకనెలకు సరిపోను పెట్రోల్, డీజిల్ బిల్లులు నెల అడ్వాన్స్ చెల్లిస్తేగాని ఇవ్వలేమని తేల్చిచెప్పారు. సర్కిళ్ల పరిధిలో డిసెంబర్ 25 నుంచి ఫాగింగ్ చేయడం నిలిచిపోయింది. నెల రోజులుగా దోమల నివారణకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసలే ఈ సీజన్‌లోనే దోమలు విజృంభించే సమయంలో ఫాగింగ్ ఆగిపోవడంతో దోమ సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విషజ్వరాలతో ప్రజల ఇబ్బందులు

శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఫాగింగ్ ఆగిపోవడంతో దోమలు పేట్రేగిపోతున్నాయి. దోమ సంబంధిత మలేరియా, టైఫాయిడ్, డెంగీ వ్యాధుల బారిన పడుతున్నారు. వివిధ రాష్ట్రాలనుంచి వలస వచ్చి కూలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ముఖ్యంగా మురికివాడలు, కాలనీలలో, నాలాల, చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్నారు. సాయంత్రం వేళల్లో ఇండ్లలోకి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, ఎన్ని నివారణ చర్యలు తీసుకున్నా వాటి బెడద తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిష్కారం కోసం కృషిచేస్తా



జీహెచ్ఎంసీ అడ్వాన్స్ ఎవరికీ ఇచ్చిన సందర్భాలు లేవు. జోనల్ ఎంటమాలజిస్ట్ బంక్ యజమానులతో మాట్లాడున్నారు. అలా కానిపక్షంలో నేరుగా యజమానులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

- చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

మూలిగే నక్కపై తాటికాయలా ఫాగింగ్

దోమల నివారణ కోసం పనిచేసే ఎంటమాలజీ విభాగం డీజిల్ దోపిడీ కారణంగా జోన్‌స్థాయి ఎంటమాలజిస్ట్‌తో సహా జంట సర్కిల్స్‌లో పనిచేసే సహాయ ఎంటమాలజిస్ట్‌లను కూడా విధుల నుంచి తప్పించడంతో ఆరు నెలల వరకు ఫాగింగ్ నిలిచిపోయింది. ప్రస్తుతం నెల బిల్లుల అడ్వాన్స్ ఇస్తేగాని పెట్రోల్ డీజిల్ సరఫరా చేయగలమని యజమానులు తేల్చిచెప్పడంతో జంట సర్కిళ్లలో ఫాగింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

హిందూధార్మిక పోరాటాల ఫలితమే శ్రీరామ మందిర నిర్మాణం



పీఆర్‌నగర్ ఆటోస్టాండ్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, జనవరి 22(ఆంధ్రజ్యోతి): హిందూ ధార్మికసంఘాల పోరాటల ఫలితంగానే అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం పూర్తి అయిందని మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పీఆర్‌గర్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిరం నిర్మించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏన్నో ఏళ్లుగా భారతదేశ ప్రజలు రామ మందిర నిర్మాణం కోసం ఎదురుచూశారని గుర్తుచేశారు. శ్రీరాముని ఆశీస్సుల ఫలితంగానే రామ మందిర నిర్మాణం పూర్తయిందన్నారు. అయోధ్యఆలయంలో కొలువుదీరిన శ్రీరాముడిని చూడటం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, సంజీవ్‌కుమార్, బాబు, శంకర్, రాజు, వెంకట్‌రెడ్డి, అంజనేయులు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎర్రాస్వామి లీగర్‌సెల్ సభ్యులు సద్గుణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలు



టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభిస్తున్న వేణిరావు ఫౌండేషన్, ఐఎస్‌బీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సామాజిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)తో కలిసి వేణి రావు ఫౌండేషన్ తమ వార్షిక వేణి రావు టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభించింది. ఏటా ఐఎస్‌బీ నిర్వహించనున్న ఈ చాలెంజ్ ద్వారా అర్థవంతమైన, ప్రభావం చూపగల పరిష్కారాలను కనుగొనడానికి తమ విద్యా నైపుణ్యం వినియోగించుకోనుంది. తొలుత ఐఎస్‌బీకు చెందిన మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌తో కలిసి డిజిటల్ ఆరోగ్య ఆవిష్కరణలపై ఈ చాలెంజ్ దృష్టి సారించింది. ఈ సందర్భంగా వేణి రావు ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ రత్నారెడ్డి మాట్లాడుతూ, ఆవిష్కరణల ద్వారా సామాజిక ప్రభావాన్ని తీసుకురావాలనే తమ ప్రయత్నాలను ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందన్నారు. సమాజంలోని పేదవర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరిచే ఆచరణాత్మక పరిష్కారాల అభివృద్ధిని వేగవంతం చేయడం దీనిద్వారా సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఐఎస్‌బీలోని మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సారంగ్ డియో మాట్లాడుతూ, వేణిరావు ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ఆవిష్కరణలను ధ్రువీకరించడంలో క్లినికల్, నాన్ క్లినికల్ ఫలితాలపై వాటి ప్రభావాన్ని తెలుసుకోవడంలో తోడ్పడుతుందనుకుంటున్నామని అన్నారు.

ఇద్దరు పాత నేరస్థుల రిమాండ్



నిందితుల వద్ద నుంచి రికవరీ చేసిన వాహనంతో బోయినపల్లి డీఐ సర్దార్ నాయక్, క్రైమ్ పోలీసులు

బోయినపల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు పాత నేరస్థులను బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బోయినపల్లి డీఐ సర్దార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అనంతపురం జిల్లాకు చెందిన నాగపల్ల కిషోర్ కుమార్ అలియాస్ కిషోర్ (21) నగరానికి బతుకు దెరువుకోసం వచ్చి షాపూర్‌నగర్‌లో నివాసముంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. హస్మత్‌పేట్, ఓల్డ్‌బోయిన్‌పల్లికి చెందిన చిత్తరి భరత్ అలియాస్ బాతు(21)లకు హస్మత్‌పేట్ వద్ద ఉన్న మద్యం దుకాణం వద్ద స్నేహం కుదిరింది. దీంతో ఇద్దరు సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో సాయంత్రం సమయాల్లో కాలనీల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తిస్తూ, రాత్రిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చారు. అయినా తీరు మారలేదు. వీరిద్దరిపై అనంతపురం జిల్లా హౌస్‌బర్గ్ పోలీస్ స్టేషన్, జీడిమెట్ల, అల్వాల్, బోయిన్‌పల్లి, బేగంపేట పీఎస్‌లోను కేసులు నమోదయ్యాయి. అయితే బోయినపల్లి జరిగిన ఓ దొంగతనం కేసులో విచారణ చేపట్టిన బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం హస్మత్‌పేట్ వద్ద కిషోర్ తాను దొంగిలించిన వస్తువులను అమ్మడానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతన్ని గుర్తించిన బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా పాత నేరస్థుడు అని గుర్తించారు. ఈ నేపథ్యంలో కిషోర్ యిచ్చిన సమాచారంతో అతని స్నేహితుడు బాతును కూడా అరెస్ట్ చేసారు. వీరినుంచి వెండి ఆభరణాలు, 2 టైటాన్ వాచీలు, ఒక ఫ్రావోగ్ వాచ్, 2 మొబైల్స్, కెమెరాలు, ఒక హోండా యాక్టివా స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు రూ. 4.60లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. డీఐ సర్దార్ నాయక్, డీఎస్ఐడీ తుల్జారాం క్రైమ్ సిబ్బంది పర్యవేక్షణలో. బి.లక్ష్మీ నారాయణ రెడ్డిలు కేసు ఛేదించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ పోలీస్ అధికారులను, డీఐని నార్త్‌జోన్ పి.అశోక్, ఏసీపి కృష్ణ మూర్తిలు ప్రత్యేకంగా అభినందించారు.

సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లో రోడ్డు తొలగింపు

హైదరాబాద్ సిటీ, జనవరి22 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (సీడీఏ) మాస్టర్‌ప్లాన్‌లోని ఓ రోడ్డును తొలగిస్తూ హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో ఐసీఐసీఐ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు, కాంటినెంటల్ హాస్పిటల్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రెండు సమాంతర రోడ్లు ఉన్నాయి. ఈ రెండు రోడ్లను కలుపుతూ సర్వేనెంబర్ 105(పీ), 106, 107లలో సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లో నిర్ణయించిన రోడ్డును తొలగించారు. గతేడాది నవంబర్ 14న జీఓ నెం.201ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తాజాగా హెచ్ఎండీఏ కూడా సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లోని రోడ్డును తొలగిస్తున్నట్లు పేర్కొంటూ 2008 హెచ్ఎండీఏ చట్టం సెక్షన్ 15 (4) కింద బహిరంగ ప్రకటన జారీ చేసింది.

వర్సిటీ సమాచారం.. కళ్లెదుటే సాక్షాత్కారం

● జేఎన్‌టీయూలో ఎల్‌సీడీ బోర్డు ఏర్పాటు

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీకి వచ్చిన సందర్శకులకు వర్సిటీకి సంబంధించిన సమస్త సమాచారాన్ని కళ్లెదుటే సాక్షాత్కరింపజేసేలా అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యూనివర్సిటీ ప్రధాన గేటుకు సమీపంలో ఏర్పాటు చేసిన అధునాతన లిక్విఫైడ్ క్రిస్టల్ డిస్‌ప్లే (ఎల్‌సీడీ) బోర్డును ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ బాలకిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌సీడీ డిజిటల్ బోర్డ్ ఏర్పాటుతో యూనివర్సిటీకి ఆధునికతను చేకూర్చడమే కాకుండా విద్యార్థులు, సందర్శకులు, ఇతర భాగస్వాములకు ప్రాముఖ్యమైన సమాచారం, అకడమిక్ అంశాలకు సంబంధించిన ప్రకటనలు, నవీకరణలను అందించే వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ఎల్‌సీడీ బోర్డు ఆవిష్కరణ జేఎన్‌టీయూహెచ్ ఆచరణాత్మక దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని, ఇటువంటి ఎల్‌సీడీ బోర్డులు వర్సిటీలోని ముఖ్య ప్రదేశాల్లో మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్‌సీడీ ఏర్పాటుకు సహకరించిన ఐసిఐసిఐ బ్యాంక్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అధ్యాపకులు, ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగిసిన కరాటే చాంపియన్ షిప్-2025 పోటీలు

84మంది విజేతలకు బహుమతుల ప్రదానం



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

గచ్చిబౌలి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జపాన్ కరాటే అసోసియేషన్ (జేకేఏ) ఇండియా ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా ఈనెల 18నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించిన మొదటి జేకేఏ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్- 2025 కరాటే పోటీలు బుధవారంతో ముగిశాయి. జేకేఏ ఏర్పాటుచేసి 50ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏర్పా టు చేసిన కరాటే పోటీల్లో మొత్తం 1200 మంది పాల్గొన్నారు. 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు విభాగాలుగా నిర్వహించిన కరాటే కథ, కుమిథ పోటీల్లో భారతదేశం నుంచి 36మంది, విదేశాల నుంచి 48మంది మొత్తం 84మంది విజేతలుగా నిలిచారు. 18ఏళ్ల పైబడిన పురుషుల విభాగంలో రష్యాకు చెందిన టిగరన్ రాష్మద్దీయాన్, మహిళల విభాగంలో ఎక్టరియాన పాల్మాచుక్ ప్రథమ స్థానంలో నిలిచారు. వీరితో సహా ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి గోల్డ్, సిల్వర్, బ్రౌన్ మెడల్స్ ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ టెక్నికల్ డైరెక్టర్ సెన్సే దయానంద కుమార్ మాట్లాడుతూ, ఈ పోటీలు న్యూజిలాండ్, అమెరికా, శ్రీలంక, రష్యాతోపాటు కజకిస్తాన్‌కు చెందిన పలువురు కరాటే సాధన ఫిట్‌నెస్, బలం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలు అందిస్తాయని తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

భెల్‌కాలనీ, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : పుష్య మాసం.. స్వాతినక్షత్రం సందర్భంగా బుధవారం శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో నృసింహస్వామికి విశేష పంచా మృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానం లో గల లక్ష్మీనరసింహ స్వామి అంతరాలయంలో 108 సుగంధ నదీజలాలతో కూడిన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.

వాలీబాల్ కోర్టును పరిశీలించిన బండి రమేష్



వాలీబాల్ టోర్నమెంట్ గురించి ఆరా తీస్తున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో ఈ నెల 24వ తేదీ నుంచి జరగనున్న సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోటీల ప్రాంతాన్ని మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పరిశీలించారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం మైదానాలను అభివృద్ధి చేస్తుందన్నారు. శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారుల కోసం వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం కూడా త్వరలోనే వాలీబాల్ కోర్టులను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాదు ప్రతాప్‌రెడ్డి, తమ్మినేని ప్రవీణ్‌కుమార్, పొన్నం రజిత, మేకల మైఖేల్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

‘డిజిటల్ భవిష్యత్’పై అంతర్జాతీయ సదస్సు



సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు

నిజాంపేట్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ హ్యూమానిటీస్‌పై మూడు రోజులపాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ‘కలలు, సామాజిక, విజ్ఞాన, సాంకేతిక, శాస్త్రాల దృక్కోణాల మేళవింపు, మానవతా కేంద్రంగా డిజిటల్ భవిష్యత్తు’ అన్న ఇతివృత్తంతో జరగనున్నాయి. కళాశాలలోని ఆంగ్లభాష విభాగం నిర్వహించిన ఈ సదస్సులో మానవుల ఉనికిపై సాంకేతికల ప్రభావం, సాంకేతిక ద్వారా మానతవతకు జరగనున్న మేలు గురించి కీలక ఉపన్యాసాలు, చర్చాగోస్టులు, ప్లీనరీ ప్రసంగాలు ఈ సదస్సులో జరగనున్నాయని సదస్సు కన్వీనర్ ఆంగ్లభాష సహాయచార్యులు డాక్టర్ వైవీ సుధాదేవి తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఆర్‌హెచ్ విశ్వవిద్యాలయం బెర్లింగ్ (జర్మనీ), మోనాష్ విశ్వవిద్యాలయం(ఆస్ట్రేలియా), యునెస్కో, ఐఐటీ రోపార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్, ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ నుంచి నిపుణులు, విద్యావేత్తలు ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా రష్యా, జర్మనీ, ఉమాన్, యూఏఈ, యూఎస్ఏ నుంచి పరిశోధకులు ఐదు విభాగాల్లో 2 వందలకు పైగా పరిశోధన పత్రాలను సమర్పించారన్నారు. వాటిలో సుమారు 100 పత్రాలను సదస్సులో నివేదించడానికి స్వీకరించినట్లు డాక్టర్ సుధాదేవి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రమోద్, కే.నాయర్, ఆచార్య డాక్టర్ కే.వెంకట్‌రెడ్డి, హిమజా సొంటి, అనీల్, డాక్టర్ ఇందిర, పీ.సూర్యవంశీ, విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి కోడే దుర్గా ప్రసాద్, సంచాలకులు ఎ.సుభానందరావు, బి. చెన్న కేశవరావు, కె. నీలవేణిలు పాల్గొన్నారు.

కంటిమీద కునుకే కరువు..!

- ఆగిన ఫాగింగ్ పొగ.. పెరుగుతున్న దోమలు
- రోగాలతో అవస్థలు పడుతున్న ప్రజలు

చందానగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఫాగింగ్ నిలిచిపోయింది. దీంతో దోమల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. వాటి నివారణ కోసం ఎంటమాలజీ విభాగం ప్రతిరోజు యంత్రాలతో ఫాగింగ్ చేయాల్సి ఉంది. యంత్రాలు నడవడానికి పెట్రోల్, డీజిల్ అవసరం. కొన్ని ప్రైవేట్ పెట్రోల్ బంకుల నుంచి పెట్రోల్, డీజిల్ తీసుకున్న నెలరోజుల తరువాత ఆ సంబంధిత పెట్రోల్ బంకులకు బిల్లులు చెల్లిస్తారు. కొన్నిసార్లు చెల్లింపుల విషయంలో ఆలస్యం కూడా జరుగుతుంది. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో బంక్ యాజమనులు ఇబ్బందులు పడుతున్నారు. నగదు పెట్టుబడిపెట్టి డీజిల్, పెట్రోల్ ఇస్తే బిల్లుల చెల్లింపులో నెలల తరబడి కాలయాపన జరగడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యజమానులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీకి పెట్రోల్, డీజిల్ సరఫరాను నిలిపివేశారు. సుమారు నెలరోజుల నుంచి ఫాగింగ్ నిలిచిపోయింది. ఒకనెలకు సరిపోను పెట్రోల్, డీజిల్ బిల్లులు నెల అడ్వాన్స్ చెల్లిస్తేగాని ఇవ్వలేమని తేల్చిచెప్పారు. సర్కిళ్ల పరిధిలో డిసెంబర్ 25 నుంచి ఫాగింగ్ చేయడం నిలిచిపోయింది. నెల రోజులుగా దోమల నివారణకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసలే ఈ సీజన్‌లోనే దోమలు విజృంభించే సమయంలో ఫాగింగ్ ఆగిపోవడంతో దోమ సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఫాగింగ్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది (ఫైల్)

పరిష్కారం కోసం కృషిచేస్తా



జీహెచ్ఎంసీ అడ్వాన్స్ ఎవరికీ ఇచ్చిన సందర్భాలు లేవు. జోనల్ ఎంటమాలజిస్ట్ బంక్ యజమానులతో మాట్లాడుతున్నారు. అలా కానిపక్షంలో నేరుగా యజమానులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

- చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

విషజ్వరాలతో ప్రజల ఇబ్బందులు

శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఫాగింగ్ ఆగిపోవడంతో దోమలు పేట్రేగిపోతున్నాయి. దోమ సంబంధిత మలేరియా, టైఫాయిడ్, డెంగీ వ్యాధుల బారిన పడుతున్నారు. వివిధ రాష్ట్రాలనుంచి వలస వచ్చి కూలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ముఖ్యంగా మురికివాడలు, కాలనీలలో, నాలాల, చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్నారు. సాయంత్రం వేళల్లో ఇండ్లలోకి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, ఎన్ని నివారణ చర్యలు తీసుకున్నా వాటి బెడద తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూలిగే నక్కపై తాటికాయలా ఫాగింగ్

దోమల నివారణ కోసం పనిచేసే ఎంటమాలజీ విభాగం డీజిల్ దోపిడీ కారణంగా జోన్‌స్థాయి ఎంటమాలజిస్ట్‌తో సహా జంట సర్కిల్స్‌లో పనిచేసే సహాయ ఎంటమాలజిస్ట్‌లను కూడా విధుల నుంచి తప్పించడంతో ఆరు నెలల వరకు ఫాగింగ్ నిలిచిపోయింది. ప్రస్తుతం నెల బిల్లుల అడ్వాన్స్ ఇస్తేగాని పెట్రోల్ డీజిల్ సరఫరా చేయగలమని యజమానులు తేల్చిచెప్పడంతో జంట సర్కిళ్లలో ఫాగింగ్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది.



ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీల వాసులు

దోమల సమస్య పరిష్కరించండి

హైదర్‌నగర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరువు చుట్టుపక్కల ఉన్న కాలనీల వాసులు దోమల సమస్య పరిష్కరించాలంటూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కాలనీ వాసులు జేఏసీగా ఏర్పడి ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ చేశారు. ప్లకార్డులు చేతపట్టుకుని తులసివనం నుంచి గోవిందు హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఎల్లమ్మ చెరువులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో దోమల తీవ్రత ఎక్కువైందని ఈ కారణంగా సమీప కాలనీలలో మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో చేరడంతో పాటు చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చెరువును శుభ్రం చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



అంబేడ్కర్ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సర్వే సిబ్బంది

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

చందానగర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలో సామాజిక, ఆర్థిక కులగణన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు సర్వే చేస్తున్నారని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జీహెచ్ఎంసీ అంబేడ్కర్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్వే సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రేషన్ కార్డుల సర్వేలో కొందరు సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చాయని, అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. సర్వే సమయంలో కచ్చితమైన సమాచారాన్ని రాబట్టేందుకు ఓర్పు, సహనం ఎంతయినా అవసరమన్నారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే 65 శాతం పూర్తయిందని, సూపర్ చెకింగ్ సర్వేకూడ 5శాతం పూర్తయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ గడువులోగా సర్వే పూర్తిచేసి కచ్చితమైన సమాచారంతో వార్డు సభలో ప్రదర్శించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంసీలు, ఈఈ, డీఈఈలు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో ఎల్‌సీడీ బోర్డు ఏర్పాటు చేస్తున్న బాలకిష్టారెడ్డి

వర్సిటీ సమాచారం.. కళ్లెదుటే సాక్షాత్కారం

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీకి వచ్చిన సందర్శకులకు వర్సిటీకి సంబంధించిన సమస్త సమాచారాన్ని కళ్లెదుటే సాక్షాత్కరింపజేసేలా అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యూనివర్సిటీ ప్రధాన గేటుకు సమీపంలో ఏర్పాటు చేసిన అధునాతన లిక్విఫైడ్ క్రిస్టల్ డిస్‌ప్లే (ఎల్‌సీడీ) బోర్డును ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ బాలకిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌సీడీ డిజిటల్ బోర్డు ఏర్పాటుతో యూనివర్సిటీకి ఆధునికతను చేకూర్చడమే కాకుండా విద్యార్థులు, సందర్శకులు, ఇతర భాగస్వాములకు ప్రాముఖ్యమైన సమాచారం, అకడమిక్ అంశాలకు సంబంధించిన ప్రకటనలు, నవీకరణలను అందించే వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ఎల్‌సీడీ బోర్డు ఆవిష్కరణ జేఎన్‌టీయూహెచ్ ఆచరణాత్మక దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని, ఇటువంటి ఎల్‌సీడీ బోర్డులు వర్సిటీలోని ముఖ్య ప్రదేశాల్లో మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్‌సీడీ ఏర్పాటుకు సహకరించిన ఐసీఐసీఐ బ్యాంక్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అధ్యాపకులు, ఐసీఐసీఐ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గాయపడిన యువతి చికిత్స పొందుతూ మృతి

రాయదుర్గం,జనవరి22(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై ఇద్దరు మహిళలు వెళ్తుండగా టైరు పంక్చర్ కావడంతో వారు కిందపడగా ఒకరికి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బైరాగ్‌గూడ నార్సింగ్ ప్రాంతంలో నివాసం ఉండే కేతావత్ నాదు, సునీత గచ్చిబౌలిలో ఇళ్లలో పనిచేస్తుంటారు. ఈనెల 4న సాయంత్రం 5గంటలకు తమ పనులు ముగించుకుని స్కూటీపై సునీత(30) డ్రైవ్ చేస్తుండగా నాదు (17) వెనుకాల కూర్చుంది. వీరు వెళ్తున్న స్కూటీ గచ్చిబౌలి ఫ్లైఓవర్ నుంచి నార్సింగ్ వైపు వెళ్తుండగా టైర్ పంక్చర్ అయింది. దీంతో ఇద్దరు రోడ్డుపై పడిపోవడంతో నాదు తలకు తీవ్ర గాయలు కాగా, సునీతకు స్వల్పగాయాలయ్యాయి. నాదును ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా ఆమె చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించింది. మృతురాలి తల్లి కేతావత్ అలివేల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు సామగ్రి వితరణ

హైదర్‌నగర్,జనవరి22(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో విద్యార్థులకు ఐడీబీఐ బ్యాంకు సౌజన్యంతో విద్యార్థులకు చైర్లు, కంప్యూటర్ టేబుల్స్ స్పీకర్‌సెట్, అల్మారాలు, వంట సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఐడీబీ బ్యాంక్ ఆర్‌హెచ్ సందీప్ పట్నాయక్, కూకట్‌పల్లి డీజీఎం మురళీధర్‌తో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై సామగ్రిని పాఠశాలకు అందించారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,



తిరుమల శ్రీవారిని తన కుమారులు అనిరుద్‌యాదవ్, అభిషేక్‌యాదవ్‌తో కలిసి దర్శించుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

- గచ్చిబౌలి, (ఆంధ్రజ్యోతి)

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : గాంధీ



వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జనవరి22(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండాపూర్ ఆర్‌టీఏ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎంఈవో వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మీ కోసం ఇంటివద్ద మీ కుటుంబం ఎదురుచూస్తుందనే విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం చేయవద్దని, మిమ్మల్ని చైతన్యం చేయడానికే ఈ రోడ్డు భద్రత మాసోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, చాంద్ పాషా, దశరథ్, శ్రీనివాస్‌చౌదరి, తిరుపతి, నర్సింహసాగర్, సత్యంగౌడ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సామాజిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలు

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సామాజిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)తో కలిసి వేణి రావు ఫౌండేషన్ తమ వార్షిక వేణి రావు టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభించింది. ఏటా ఐఎస్‌బీ నిర్వహించనున్న ఈ చాలెంజ్ ద్వారా అర్థవంతమైన, ప్రభావం చూపగల పరిష్కారాలను కనుగొనడానికి తమ విద్యా నైపుణ్యం వినియోగించుకోనుంది. తొలుత ఐఎస్‌బీకు చెందిన మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌తో కలిసి డిజిటల్ ఆరోగ్య ఆవిష్కరణలపై ఈ చాలెంజ్ దృష్టి సారించింది. ఈ సందర్భంగా వేణి రావు ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ రత్నా రెడ్డి మాట్లాడుతూ, ఆవిష్కరణల ద్వారా సామాజిక ప్రభావాన్ని తీసుకురావాలనే తమ ప్రయత్నాలను ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందన్నారు. సమాజంలోని పేద వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరిచే ఆచరణాత్మక పరిష్కారాల అభివృద్ధిని వేగవంతం చేయడం దీనిద్వారా సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఐఎస్‌బీలోని మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సారంగ్ డియో మాట్లాడుతూ, వేణి రావు ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ఆవిష్కరణలను ధ్రువీకరించడంలో క్లినికల్, నాన్ క్లినికల్ ఫలితాలపై వాటి ప్రభావాన్ని తెలుసుకోవడంలో తోడ్పడుతుందనుకుంటున్నామని అన్నారు.



టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభిస్తున్న వేణిరావు ఫౌండేషన్, ఐఎస్‌బీ ప్రతినిధులు

గుట్టుగా నల్లబెల్లం, పటిక దిగుమతి

- ముఠాలో నలుగురి అరెస్టు, ఇద్దరు పరారీ

హైదరాబాద్ సిటీ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు శివారు ప్రాంతాల్లో మళ్లీ గుడుంబా తయారీకి కొన్ని ముఠాలు తెరతీసినట్టు తెలుస్తోంది. గుడుంబా (నాటు సారా) తయారీలో వినియోగించే నల్లబెల్లం, పట్టిక (ఆలం)ను కర్ణాటక నుంచి అక్రమంగా దిగుమతి చేసుకొని ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న ముఠాను ఆటకట్టించారు ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు. ముఠాలో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 1.7లక్షల నగదు, రూ. 15.90లక్షల విలువైన 7,860 కేజీల నల్ల బెల్లం, 40 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన ఒక డీసీఎం వ్యాను, రెండు ఆటోలను సీజ్ చేశారు. ముఠాలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పహాడిషరీఫ్ ప్రాంతానికి చెందిన శివకాంత్, మహ్మద్ బాబా, అరుణ్‌నాయక్, హీరాసింగ్, నరేష్, శ్రీను ఒక ముఠాగా ఏర్పడ్డారు. కర్ణాటక రాష్ట్రం బసవకల్యాణం ప్రాంతం నుంచి నల్లబెల్లం, పటికను అక్రమంగా, పహాడిషరీఫ్ ప్రాంతంలోని గోదాములో భద్రపరుస్తున్నారు. అనంతరం వివిధ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు గుట్టుగా డీసీఎం, ఆటోల ద్వారా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠా కార్యకలాపాలపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు.. పహాడిషరీఫ్‌లోని గోదాముపై దాడి చేశారు. అప్పటికే దేవరకొండ, నేరేడుగుప్రాంతాలకు బెల్లాన్ని తరలించడానికి డీసీఎం, రెండు ఆటోల్లో సరుకును లోడ్ చేసి పెట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ సరుకును స్వాధీనం చేసుకున్నారు. మూడు వాహనాలను సీజ్ చేశారు. నిందితుల్లో నలుగురిని శివకాంత్, మహ్మద్ బాబా, అరుణ్‌నాయక్, హీరాసింగ్‌ను అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సిబ్బందిని రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ కిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, పట్టిక. అరెస్టయిన నిందితులు

ముగిసిన కరాటే చాంపియన్ షిప్-2025 పోటీలు

84 మంది విజేతలకు బహుమతుల ప్రదానం

గచ్చిబౌలి, జనవరి22(ఆంధ్రజ్యోతి): జపాన్ కరాటే అసోసియేషన్ (జేకేఏ) ఇండియా ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా ఈనెల 18నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించిన మొదటి జేకేఏ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్- 2025 కరాటే పోటీలు బుధవారంతో ముగిశాయి. జేకేఏ ఏర్పాటు చేసి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కరాటే పోటీల్లో మొత్తం 1200 మంది పాల్గొన్నారు. 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు విభాగాలుగా నిర్వహించిన కరాటే కథ, కుమిథ పోటీల్లో భారతదేశం నుంచి 36మంది, విదేశాల నుంచి 48మంది మొత్తం 84మంది విజేతలుగా నిలిచారు. 18ఏళ్ల పైబడిన పురుషుల విభాగంలో రష్యాకు చెందిన టిగరన్ రాష్మద్దీయాన్, మహిళల విభాగంలో ఎక్టరియాన పాల్మాచుక్ ప్రథమ స్థానంలో నిలిచారు. వీరితో సహా ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి గోల్డ్, సిల్వర్, బ్రౌన్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ టెక్నికల్ డైరెక్టర్ సెన్సే దయానంద కుమార్ మాట్లాడుతూ, ఈ పోటీలు న్యూజిలాండ్, అమెరికా, శ్రీలంక, రష్యాతోపాటు కజకిస్తాన్‌కు చెందిన పలువురు కరాటే సాధన ఫిట్‌నెస్, బలం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలు అందిస్తాయని తెలిపారు.



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



మూలవిగ్రహానికి పంచామృతాభిషేకం

ఖేల్‌కాలనీ, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : పుష్య మాసం.. స్వాతినక్షత్రం సందర్భంగా బుధవారం శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో నృసింహస్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామి అంతరాలయంలో 108 సుగంధ నదీజలాలతో కూడిన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, శ్రీసుదర్శన సహిత శ్రీ లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం శ్రీలక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం కన్నుల పండువగా జరిగింది.

రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన

ఖేల్‌కాలనీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో శ్రీ రామమందిరం ప్రారంభించి, విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలో గల శ్రీ రామాలయంలో బుధవారం నిత్య పూజలు నిర్వహించారు. ఉదయం గర్భాలయంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి మూలమూర్తులకు విశేష పూజలు, అర్చనలు జరిగాయి. దేవాలయ ఆవరణలో గల మహామండపంలో సాయంత్రం దీపోత్సవాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జైశ్రీరాం, రామబాణం, అయోధ్య ఆలయ రూపంతో దీపాలను అలంకరించి వేడుకను ఘనంగా జరిపారు.

ఓయూ ప్రిన్సిపాల్‌ను కలిసిన సీపీఎం నాయకుడు



ఖాసీంను కలిసిన శోభన్

చందానగర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యునివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యత లు చేపట్టిన ప్రొఫెసర్ ఖాసీంను శేరిలింగంపల్లి నియోజకవర్గం సీపీఐఎం కార్యదర్శి సి.శోభన్ బుధవారం ఆర్ట్స్ కళాశాలలో ఖాసీంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శోభన్ కూడా అదే కళాశాల విద్యార్థికావడంతో గత జ్ఞాపకాలను ఇద్దరూ నెమరువేసుకున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : ఉప్పలపాటి



మియాపూర్ బీకేఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్,జనవరి22(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ బీకే ఎన్‌క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీకే ఎన్‌క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీవాసులతో కలిసి పరిశీలించామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీకే ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కాలనీ వాసులు ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లింగమూర్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లో రోడ్డు తొలగింపు

హైదరాబాద్ సిటీ, జనవరి22 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీడీఏ) మాస్టర్‌ప్లాన్‌లోని ఓ రోడ్డును తొలగిస్తూ హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో ఐసీఐసీఐ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు, కాంటినెంటల్ హాస్పిటల్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రెండు సమాంతర రోడ్లు ఉన్నాయి. ఈ రెండు రోడ్లను కలుపుతూ సర్వేనెంబర్ 105(పీ), 106, 107లలో సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లో నిర్ణయించిన రోడ్డును తొలగించారు. గతేడాది నవంబర్ 14న జీఓ. నెం.201ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తాజాగా హెచ్ఎండీఏ కూడా సీడీఏ మాస్టర్‌ప్లాన్‌లోని రోడ్డును తొలగిస్తున్నట్లు పేర్కొంటూ 2008 హెచ్ఎండీఏ చట్టం సెక్షన్ 15 (4) కింద బహిరంగ ప్రకటన జారీ చేసింది.

క్యాలెండర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ అధ్యక్షుడు రత్నప్రసాద్, ఉపాధ్యక్షుడు బాబురావు, సెక్రటరీ యాదిరెడ్డి, రామనాథం, రామ్ కోటేశ్వరరావు, హనుమంతరావు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, జనవరి22(ఆంధ్రజ్యోతి): సురక్షా విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, రాజేంద్రరెడ్డినగర్, సత్యాఎన్‌క్లేవ్, శుభో దయకాలనీ, అపర్ణ హెచ్‌టి సర్వీస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

రాయదుర్గంలో..

రాయదుర్గం, జనవరి22(ఆంధ్రజ్యోతి): ఏపీహెచ్‌బీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10నుంచి 11గంటల వరకు ఏపీహెచ్‌బీ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదు. అదేవిధంగా జయభేరి ఎన్‌క్లేవ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు జయభేరి ఎన్‌క్లేవ్, ఏపీహెచ్‌బీకాలనీ ఫేజ్-4, ఓల్డ్ గచ్చిబౌలి, వీధి నెంబర్ 3లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణలో అయోమయం: రోజాదేవి

హైదర్‌నగర్,జనవరి22(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డులు దరఖాస్తుల స్వీకరణలో స్పష్టతలేని ప్రకటనలు చేస్తు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. బుధవారం కార్పొరేటర్ వార్డు కార్యాలయానికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఏ అధికారి లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించగా దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని తెలిపారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ప్రసార మాధ్యమాల్లో కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులు ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు స్వీకరిస్తారని పదే పదే ప్రకటించారని దీంతో పెద్దఎత్తున ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికి వార్డు కార్యాలయానికి వచ్చినా.. వారికి సమాధానం చెప్పే వారే లేరన్నారు.

అక్రమ పార్కింగ్..
రాకపోకలకు ఇబ్బందులు


ప్రధాన రహదారికి ఇరువైపులా నిలిపిన వాహనాలు

పేట్‌బషీరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామికవాడలోని అంతర్గత రహదారులకు ఇరువైపులా ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో రహదారి కుదించుకు పోయి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డివిజన్‌లోని ప్రధాన రహదారి వివేకానందనగర్ విగ్రహం నుంచి రంగారెడ్డినగర్‌కు వెళ్లే దారిలో నంద బ్రెడ్ కంపెనీ ముందు, గాంధీనగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల ఓ ఆయిల్ కంపెనీ వద్ద, అలాగే గాంధీనగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి ప్రధాన రహదారికి వెళ్లే దారిలో పలు పరిశ్రమల వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. దీంతో కాలనీలకు వెళ్లే భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా కాలనీల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రహదారిలో ఇలా పార్కింగ్ చేయడం ఏమిటని వాహనదారులు ఈ విషయమై పరిశ్రమల వారిని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఐడీపీఎల్ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్లే ప్రధాన రహదారిలో రెండు మద్యం దుకాణాల ముందు ఇష్టానుసారంగా వాహనాలను నిలుపుతున్నారు. ఈ ప్రాంతాలు అటు బాలానగర్, ఇటు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులకు వర్తించినా, ఎవరూ పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య జటిలంగా మారిందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

చర్యలు తీసుకోవాలి



ప్రధాన రహదారి నుంచి కాలనీలకు వెళ్లే రోడ్లపై వాహనాలను నిలుపుతుండటంతో రాకపోకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నాం. రెండు వాహనాలు వస్తే మూడో వాహనం వెళ్లడానికి వీల్లేకుండా ఉంది. ట్రాఫిక్ పోలీసులు ఈ అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకుని పరిశ్రమల్లోనే వాహనాలను నిలుపుకునేలా చూడాలి.

\- సుధాకర్, స్థానికుడు


వల్లాభాయ్‌పటేల్‌నగర్‌లో తాగునీటి వాల్వ్ వద్ద నిలిచిన మురుగు


వల్లాభాయ్‌పటేల్‌నగర్ ఇంటి నంబర్ 17-178 వద్ద నిలిచిన మురుగునీరు


రోడామేస్త్రినగర్ హైటెన్షన్ లైన్ రోడ్డుపై పారుతున్న మురుగునీరు

చింతల్ డివిజన్‌లో
పడకేసిన పారిశుధ్యం

పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పల దర్శనం, మురుగునీరు నిల్వలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా చింతల్ డివిజన్ పరిధిలోని రోడామేస్త్రినగర్, వల్లాభాయ్‌పటేల్‌నగర్, న్యూ లాల్‌బహదూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. పారిశుధ్య విభాగం అధికారుల తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. వెరసి ఆయా కాలనీల్లో పారిశుధ్య సమస్య పడకేసిందని స్థానికులు తెలుపుతున్నారు. రోడామేస్త్రినగర్ నుంచి శ్రీరాంనగర్ బేకరిగడ్డ హైటెన్షన్ లైన్ రోడ్డులో నెలల తరబడి మురుగునీరు రోడ్డుపై పారుతోంది. అదేవిధంగా రోడామేస్త్రినగర్ ఇంటి నంబర్ 19-297 సమీపంలో మురుగంతా వచ్చి ఒకచోట చేరి దుర్వాసన వెదజల్లుతోంది. పక్కనే తాగునీటి వాల్వ్ ఉండడంతో అందులోకి మురుగునీరు చేరి కలుషితమయ్యే అవకాశముంది. వల్లాభాయ్‌పటేల్‌నగర్‌లోని 17-92 ఇంటి నంబరు సమీపంలో మురుగునీరు నిత్యం దర్శనమిస్తుంది. ఎవరైనా ఫలానా వారి ఇళ్లు ఎక్కడని అడిగితే ఎక్కడైతే మురుగునీరు నిలిచి ఉంటుందో దాని పద్దేనని చెప్పేంత వరకు మారిందంటే అధికారుల పనితీరును వెక్కిరిస్తోంది. ఇదిలా ఉండగా న్యూలాల్‌బహదూర్‌నగర్‌కు ఆనుకుని ఉన్న హెచ్ఎంటీ ఓపెన్ స్థలంలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. మురుగుతో పాటు చెత్తకుప్పల వల్ల దోమలు పెరిగిపోతున్నాయని, దోమలు కుట్టడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


ఎన్ఎల్బీనగర్‌లో నివాసాల వద్ద పేరుకుపోయిన చెత్త

ప్రక్షాళన చేస్తాం

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా సర్కిల్ పరిధిలో ఇలాంటి సమస్యలు లేకుండా చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. మురుగునీటి నిల్వలు ఉన్నప్పటికీ పారిశుధ్య సిబ్బంది పట్టించుకోకపోతే వారిపై చర్యలు తీసుకుంటాం. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీలో జరిగిన వార్డు సభల్లో ప్రజలకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ శ్యామ్‌ప్రకాష్


నిజాంపేట్ డివిజన్ సభలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలోని ఏడు వార్డుల్లో కమిషనర్ సత్యనారాయణ పర్యవేక్షణలో వార్డుసభలు కొనసాగాయి. ఇప్పటికి అధికారులు ప్రకటించిన లిస్టుల్లో పేర్లు లేనివారు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీలో జరిగిన వార్డు సభల్లో ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఈ వార్డు సభల్లో రఖాస్తులు సమర్పించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వార్డు సభలు పూర్తయిన తర్వాత ప్రభుత్వ ఆదేశాలతో ఎంపికైన వారికి ఈ పథకాలు అందుతాయన్నారు.

నిజాంపేట్‌లో

నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఎనిమిది డివిజన్లలో సభలు జరిగాయి. కమిషనర్ సాబేర్ అలీ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

11, 15వ డివిజన్లలో జరిగిన డివిజన్ సభల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకున్న అనుమానాలను శ్రీనివాస్‌రెడ్డి నివృత్తి చేశారు. అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తప్పకుండా అందుతాయన్నారు.

ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు ఈ సభల్లో చేసుకోవాలని సూచించారు. ఈ డివిజన్ సభల్లో నాని, బాల్‌రెడ్డి, సాయిరాజ్, విష్ణు, శ్రీనివాస్‌గౌడ్, షకీల్ ఉన్నారు.



ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేసిన అధికారులు

కుత్బుల్లాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ ప్రసూననగర్ సీనియర్ సిటిజన్ భవనం సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ఫ్యూజ్‌బాక్సులో ఇటీవల మంటలు చెలరేగి కాలిపోయింది. దీంతో తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయనే శీర్షికతో ఇటీవల ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి కొత్త ఫ్యూజ్ బాక్సును ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

25న బాచుపల్లిలో జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

నిజాంపేట్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం ఆదేశాలు మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 మధ్యాహ్నం పురుషుల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక చేస్తారని అసోసియేషన్ సెక్రటరీ చంద్రాహాస్ తెలిపారు.బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఆసక్తి ఉన్న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వాసులు మాత్రమే హాజరుకావాలన్నారు. 85 కేజీల బరువులోపు ఉన్నవారు అర్హులు. ఎంపికకు ఆధార్‌కార్డును తీసుకురావాలని పేర్కొన్నారు. వివరాలకు 7396749998 నంబరులో సంప్రదించాలని కోరారు. ఎంపికైన జట్టుకు ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు ఆదిలాబాద్‌లో జరిగే అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

సామాజిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలు


టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభిస్తున్న వేణిరావు ఫౌండేషన్, ఐఎస్‌బీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సామాజిక సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)తో కలిసి వేణి రావు ఫౌండేషన్ తమ వార్షిక వేణి రావు టెక్ ఫర్ సోషల్ గుడ్ చాలెంజ్‌ను ప్రారంభించింది. ఏటా ఐఎస్‌బీ నిర్వహించనున్న ఈ చాలెంజ్ ద్వారా అర్థవంతమైన, ప్రభావం చూపగల పరిష్కారాలను కనుగొనడానికి తమ విద్యా నైపుణ్యం వినియోగించుకోనుంది. తొలుత ఐఎస్‌బీకు చెందిన మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌తో కలిసి డిజిటల్ ఆరోగ్య ఆవిష్కరణలపై ఈ చాలెంజ్ దృష్టి సారించింది. ఈ సందర్భంగా వేణి రావు ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ రత్నారెడ్డి మాట్లాడుతూ, ఆవిష్కరణల ద్వారా సామాజిక ప్రభావాన్ని తీసుకురావాలనే తమ ప్రయత్నాలను ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందన్నారు. సమాజంలోని పేదవర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరిచే ఆచరణాత్మక పరిష్కారాల అభివృద్ధిని వేగవంతం చేయడం దీనిద్వారా సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఐఎస్‌బీలోని మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సారంగ్ డియో మాట్లాడుతూ, వేణిరావు ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ఆవిష్కరణలను ధ్రువీకరించడంలో క్లినికల్, నాన్ క్లినికల్ ఫలితాలపై వాటి ప్రభావాన్ని తెలుసుకోవడంలో తోడ్పడుతుందనుకుంటున్నామని అన్నారు.


దరఖాస్తుదారుల నుంచి పత్రాలు తీసుకుంటున్న కమిషనర్ శ్రీహరి

రెండో రోజు ప్రశాంతంగా వార్డు సభలు

పేట్‌బషీరాబాద్, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన వార్డు సభలు 2వ రోజు కొంపల్లి మున్సిపాలిటీలో ప్రశాంతంగా జరిగాయి. మున్సిపాలిటీలోని 18 వార్డుల్లో ఆరు వార్డు సభలు మంగళవారం జరిగాయి. మరో 7, 8, 9, 10, 11, 12 వార్డుల్లో సభలు బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. సభల్లో ఇంది రమ్మ ఇళ్ల సర్వే, రేషన్‌కార్డులు, రైతుభరోసా జాబితాలను అధికారులు చదివి ప్రజలకు వినిపించారు. నూతనంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా వంటి దరఖాస్తులను స్థానికులు అధికారులకు అందజేశారు. నేడు వార్డు సభలను నిర్వహిస్తామని, అర్హులైన ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి, వార్డుల కౌన్సిలర్లు సూర్యకళ, రాజిరెడ్డి, రజనీ, కృష్ణవేణి, డీ.శిరీషా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చింతల్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, చిత్తనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు 18 ఏళ్ల క్రితం వలస వచ్చి చింతల్ ప్రాంతంలో ఉంటున్నాడు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 6న స్వగ్రామానికి వెళ్లగా, 19వ తేదీన శ్రీనివాసులు రెండో కుమారుడు శివకుమార్ (22) ఒక్కడే తిరిగి నగరంలోని ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో 21న రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ప్రేమ విఫలం కావడంతోనే తన సోదరుడు ఆత్మహత్య చేసుకున్నాడని శివకుమార్ అన్నయ్య మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


బ్యాంకు సేవల గురించి ప్రజలకు వివరిస్తున్న సిబ్బంది

తెలంగాణ బ్యాంకు సిబ్బంది అవగాహనా ర్యాలీ

గాజులరామారం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గాజులరామారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు డివిజన్‌లోని మెట్‌కానిగూడ గ్రామంలో బ్యాంకులో వినియోగదారులకు అందిస్తున్న సేవల గురించి ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు, డిపాజిట్లు, ఉద్యోగుల సేవల గురించి మైకుల ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ దివ్యశ్రీ, ఏఎంహెచ్ మేనేజర్ క్రాంతికుమార్, రాజేష్‌కుమార్, శ్రీధర్‌బాబు, విద్యాసాగర్, సాయిశ్రీ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో
హైడ్రా అధికారుల పర్యటన


కాలనీ వాసులతో మాట్లాడుతున్న అధికారులు

నిజాంపేట్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) :నిజాంపేట్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో హైడ్రా అధికారులు బుధవారం పర్యటించారు. కాలనీలో రహదారికి ఇరువైపులా చేపడుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై స్థానిక బాలాజీ హిల్స్ కాలనీ, కేటీఆర్ కాలనీ, శ్రీనివాస హౌజింగ్ సొసైటీ, చుట్టు పక్కల కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హైడ్రా బృందం పర్యటించి, ఆక్రమణలను పరిశీలించారు.

ఈ ఆక్రమణల వల్ల రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు అధికారులకు వివరించి చెప్పారు. అధికారులు పర్యటిస్తున్న సమయంలో ఇందిరమ్మ కాలనీ వాసులు గమనించి, తమ కాలనీ రోడ్లపై పక్కకాలనీ వారు ఫిర్యాదు చేయడం ఏమిటని వారు కూడా రోడ్డును ఆక్రమించి గ్రీనరీ కోసం నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలో ఇరు కాలనీల మధ్య కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అధికారుల ఆ కాలనీలను కూడా పర్యటించారు. కాకపోతే ఈ ఇందిరమ్మ కాలనీలో రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై గతంలోనే హైకోర్టు ఆదేశాలను జారీచేసి, నిర్మాణాలను తొలగించాలని పేర్కొంది. కానీ మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తల వొగ్గి ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నా యని పైకాలనీల వాసులు హైడ్రా అధికారులకు విన్నవించుకున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కొంపల్లి సబ్-స్టేషన్ పరిధి 11కేవీ ఫీడర్లలో చెట్టు కొమ్మల తొలగింపు కారణంగా నేడు విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు డోలారిధన్, కొంపల్లి ఎస్ఎస్, పోచమ్మగడ్డ, హోలిక్స్ గల్లీ, సాయికృప అపార్టుమెంట్స్, శ్రీకాంత్‌రెడ్డి గోదామ్స్, వెంకట్‌రెడ్డి గోదామ్స్, డోలారిధన్ హైవే రోడ్డులో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

షాపూర్‌నగర్ పరిధిలో

సూరారం సబ్-స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్ మరామత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు సాయిబాబానగర్ ఏరియా, 11కేవీ ఫేజ్-4 జీడిమెట్ల సబ్-స్టేషన్ పరిధిలోని, ఫేజ్-4 ఇండస్ట్రీయల్ ఏరియా లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఉదయం 10గంటల నుంచి 1 గంట వరకు, ఇండస్ట్రీయల్ ఏరియాలో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు షాపూర్‌నగర్ విద్యుత్ ఏఈ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

'డిజిటల్ భవిష్యత్'పై అంతర్జాతీయ సదస్సు



సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు

నిజాంపేట్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ హ్యూమానిటీస్‌పై మూడు రోజులపాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. 'కలలు, సామాజిక, విజ్ఞాన, సాంకేతిక, శాస్త్రాల దృక్కోణాల మేళవింపు, మానవతా కేంద్రంగా డిజిటల్ భవిష్యత్తు' అన్న ఇతివృత్తంతో జరగనున్నాయి. కళాశాలలోని ఆంగ్లభాష విభాగం నిర్వహించిన ఈ సదస్సులో మానవుల ఉనికిపై సాంకేతికల ప్రభావం, సాంకేతిక ద్వారా మానవతకు జరగునున్న మేలు గురించి కీలక ఉపన్యాసాలు, చర్చాగోష్టులు, ప్లీనరీ ప్రసంగాలు ఈ సదస్సులో జరగనున్నాయని సదస్సు కన్వీనర్ ఆంగ్లభాష సహాయచార్యులు డాక్టర్ వైవీ సుధాదేవి తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఆర్‌హెచ్ విశ్వవిద్యాలయం బెర్లింగ్ (జర్మనీ), మోనాష్ విశ్వవిద్యాలయం(ఆస్టేలియా), యునెస్కో ఐటీ రోపార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్, ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ నుంచి నిపుణులు, విద్యావేత్తలు ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా రష్యా, జర్మనీ, ఉమాన్, యూఏఈ, యూఎస్ఏ నుంచి పరిశోధకులు ఐదు విభాగాల్లో 2 వందలకు పైగా పరిశోధన పత్రాలను సమర్పించారన్నారు. వాటిలో సుమారు 100 పత్రాలను సదస్సులో నివేదించడానికి స్వీకరించినట్లు డాక్టర్ సుధాదేవి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రమోద్, కే.నాయర్, ఆచార్య డాక్టర్ కే.వెంకట్‌రెడ్డి, హిమజా సొంటి, అనీల్, డాక్టర్ ఇందిర, పీ.సూర్యవంశీ, విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి కోడే దుర్గా ప్రసాద్, సంచాలకులు ఎ.సుబానందరావు, బి. చెన్న కేశవరావు, కె. నీలవేణిలు పాల్గొన్నారు.


ఫుడ్ పరిశ్రమలను పరిశీలించి అధికారులు, కంపెనీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి

ఫుడ్ తయారీ పరిశ్రమల్లో
ఆకస్మిక తనిఖీలు

మేయర్ కీలక ఆదేశాలు

జీడిమెట్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ సూరారం లక్ష్మీనగర్ ప్రాంతంలో విచ్చలవిడిగా, అపరిశుభ్రత వాతావరణంలో అక్రమంగా నడుస్తున్న ఫుడ్ కంపెనీలను తక్షణమే మూసివేయాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీటి గురించి సూరారం, లక్ష్మీనగర్, కృష్ణానగర్ ప్రాంతాల ప్రజలు మేయర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె బుధవారం ఫుడ్‌సేఫ్టీ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి లక్ష్మీనగర్‌లో నిర్వహిస్తున్న వివిధ ఫుడ్ తయారీ పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించారు. ఇంతకాలం అక్రమంగా నివాస ప్రాంతాల్లో పరిశ్రమలు నడుస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వీటిపై చర్యలు తీసుకుని మూసివేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నివాస ప్రాంతాల్లో నడుస్తున్న పరిశ్రమల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు తెలపడటంతో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిశ్రమల నిర్వాహకులకు అనుమతులు ఉన్నాయా? లేవా? అనుమతులిచ్చిన అధికారులు ఎవరు అని ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఏయే ఉత్పత్తులు తయారు చేస్తున్నారనే రిపోర్టు అందించాలని కోరారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఇంత జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ పరిశ్రమలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖల అధికారులు మేయర్ ఆకస్మిక పర్యటనలో పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

● **మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి**

దుండిగల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ డీపోచంపల్లి 9వ వార్డు, సురక్ష మెడల్స్‌లో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డును, అదేవిధంగా మాధవరావునగర్‌లో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డును స్థానిక కౌన్సిలర్ మహేందర్ యాదవ్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, స్థానిక నాయకులు రంగయ్య, కే.మల్లేష్, వేణుగౌడ్, శ్రీకాంత్ యాదవ్, అభి, శివగణేష్, శ్రీధర్, రాజు, శేఖర్, కాలనీ వాసులు ఉన్నారు.